శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## నెల్లూరుకు చేరుకున్న ఇన్‌చార్జ్‌మంత్రి

**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 26 ప్రభాతవార్త** జిల్లాలో ఒకరోజు పర్యటన నిమిత్తం జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి-రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు శుక్రవారం రాత్రి నెల్లూరుకు చేరుకున్నారు. శనివారం నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను పరిశీలించే ఆయన ఉదయం 11 గంటలకు జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగే జిల్లా అభివృద్ధి కమిటీ (డీడీఆర్‌సీ) సమావేశంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.15 గంటలకు ఆయన తిరిగి రోడ్డుమార్గాన గుంటూరుకు బయల్దేరుతారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబుతో కలిసి నెల్లూరు-సంగం బ్యారేజ్‌లను పరిశీలించడంతోపాటు జిల్లాపరిషత్ కార్యాలయంలో జరిగే డీడీఆర్‌సీ సమావేశానికి హాజరవుతారు. అనంతరం ముత్తుకూరు మండలంలో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొంటారు.

## గణేష్ ఉత్సవ అనుమతులకు ఏకవిధానం



**నెల్లూరురూరల్, ఆగష్టు26 ప్రభాతవార్త** నగరంలో గణేష్ విగ్రహాల ఏర్పాటు, ఉత్సవాల నిర్వహణ అనుమతులకు ఏకవిధానాన్ని అమలులోకి తెచ్చామని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు. ఈమేరకు జిల్లా ఎస్పీతో సంప్రదింపులు జరిపామన్నారు. రూరల్ పరిధిలో ఇరగాళమ్మ దేవస్థానం సమీపంలో శరవేగంగా నిర్మిస్తోన్న గణేష్ నిమజ్జన ఘాట్ పనులను శుక్రవారం పరిశీలించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణేష్ ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు. ఉత్సవాల నిర్వహణ కోసం సింగిల్‌విండోసిస్టం ఏర్పాటు చేయాలని కోరామన్నారు. ఆబాధ్యతలను నగర డిఎస్పీకి అప్పగించారన్నారు. గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు సంబంధిత పత్రాలను సిటి డిఎస్పీ కార్యాలయానికి అందజేస్తే సరిపోతుందన్నారు. గణేష్ నిమజ్జన ఘాట్ తన నియోజకవర్గంలో రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి సహకారంతో ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. విక్రమ సింహపురి ఉత్సవ కమిటి సలహాలు, సంప్రదింపులను పరిగణనలోకి తీసుకుని ఘాట్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. కార్పోరేటర్ విజయలక్ష్మి, నాయకులు మిద్దె మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సరళమ్మ మృతికి విపిఆర్ సంతాపం

**నెల్లూరురూరల్, ఆగష్టు26 ప్రభాతవార్త** ఎమ్మెల్సీ బల్లి కళ్యాణచక్రవర్తి తల్లి సరళమ్మ మృతికి రాజ్యసభసభ్యులు, వైయస్సార్సీపి జిల్లా అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి సంతాపాన్ని ప్రకటించారు. తల్లిదండ్రులు లేనిలోటు కళ్యాణ్‌కు తీరనిదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబసభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

## ఆరోగ్య సర్వే నిర్వహించాలి



**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** వైద్య సిబ్బంది ఇల్లిల్లు తిరుగుతూ చేస్తున్న ఆరోగ్య సర్వేను పక్కాగా నిర్వహించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ ఎం.పెంచలయ్య సూచించారు. అర్బన్ హెల్త్ సెంటర్లలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలతో ఆరోగ్య సర్వేపై శుక్రవారం సంతపేటలోని డీఎంహెచ్ఓ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ ఈ సర్వేలో వ్యాధి నిరోధక టీకాలు తల్లి, బిడ్డలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. సర్వేలో ప్రజలు ఎక్కువగా ఏయే వ్యాధులకు గురి అవుతున్నారో ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా వ్యాధులు ప్రబలు తున్నాయో పరిశీలించి వాటన్నింటిని నివేదిక రూపంలో ఇవ్వాలన్నారు. యాక్షన్ ప్లాన్ ప్రకారం ఇచ్చిన టార్గెట్‌ను పూర్తి చేయాలన్నారు. సర్వేలో ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రజలు ఫ్రైడేను డ్రైడేగా పాటించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇళ్లలో ఇతర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకునేలా వారిలో చైతన్యం తీసుకురావాలన్నారు. దోమలు నివారించకునేలా తగు చర్యలు చేపట్టాలన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్స్ ప్రోగ్రామ్ అధికారి వెంకటరమణ, జిల్లా మలేరియా అధికారి ఈ.హుస్సేనమ్మ, పాల్గొన్నారు.

## యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 26 ప్రభాతవార్త** జిల్లాలోని యువతకు వృత్తినైపుణ్యంలో శిక్షణ ఇచ్చి మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లాస్థాయి నైపుణ్యాభివృద్ధి కమిటీ సమావేశం చక్రధర్‌బాబు అధ్యక్షతన కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టనున్న కార్యక్రమాలను కమిటీ కన్వీనర్ అయిన డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి-జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వినీల్‌కుమార్‌లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విరివిగా జాబ్‌మేళాలను ఏర్పాటుచేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ప్రతినెలా నియోజకవర్గస్థాయిలో..జిల్లాస్థాయిలో జాబ్‌మేళాలు నిర్వహించాలన్న ఆయన వీలైనంత ఎక్కువమందికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. నిరుద్యోగులను గుర్తించి పరిశ్రమలకు అవసరమైన వృత్తినైపుణ్యాలపై వారికి శిక్షణ ఇప్పించి ఆయా పరిశ్రమలలో వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకై ప్రణాళికాబద్ధంగా పనిచేయాలన్నారు. సచివాలయాల వారీగా నిరుద్యోగ యువతను గుర్తించాలన్న చక్రధర్‌బాబు వారికి ఆసక్తి వున్న రంగాలలో..పరిశ్రమలకు అవసరమైన రంగాలలో శిక్షణ ఇప్పించాలన్నారు. అదేవిధంగా జాబ్‌మేళాలలో పరిశ్రమల నిర్వాహకులను భాగస్వాములు చేయాలన్న కలెక్టర్ ఎంపికైన అభ్యర్థులకు మెరుగైన జీతభత్యాలు ఇప్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నిరుద్యోగ యువతను గుర్తించి వారికి అవగాహన కల్పించి వృత్తివిద్యా కోర్సులలో శిక్షణ ఇవ్వాలన్నారు. కాగా ఈ సమావేశంలో డిఆర్‌డిఏ పీడీ కేవీసాంబశివారెడ్డి, జిల్లా నైపుణాభివృద్ధి అధికారి విజయ్‌వినీల్‌కుమార్‌లతోపాటు జిల్లా ఉపాధి కల్పనాధికారి సురేష్‌కుమార్, సెట్నెల్ సీఈఓ పుల్లయ్య, బీసీ కార్పోరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ కాలేజీలు, డికేడబ్ల్యు కాలేజ్ ప్రిన్స్‌పాళ్ళు పాల్గొన్నారు.

## కావలి మినీ స్టేడియానికి 20 లక్షలు ఇస్తా



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి పట్టణ ఉదయగిరి రోడ్డులోని మినీ స్టేడియం అభివృద్ధికి 20 లక్షల రూపాయలు అందజేస్తానని రాజ్యసభ సభ్యులు, కావలి మాజీ ఎమ్మెల్యే బీద మస్తాన్‌రావు తెలిపారు. శుక్రవారం మినీ స్టేడియంను సందర్శించారు. వాకర్స్‌తో ముచ్చటించారు. కావలి ఎమ్మెల్యేగా మీ పాలనలో అభివృద్ధి కావాల్సిన మినీ స్టేడియం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే వుందన్న చందంగా వుందని వాకర్స్ బీదతో వున్న అనుబంధంతో అన్నారు. ఆయన వెంటనే తన ఎంపి నిధుల నుంచి 20 లక్షల రూపాయలు కలెక్టర్ ద్వారా పంపుతానని బీద హామీ ఇచ్చారు. దీంతో వాకర్స్ చప్పట్లు కొట్టారు. అయితే స్థానిక అధికార వైసిపి నేతలకు ఎటువంటి సమాచారం లేకుండా బీద మస్తాన్‌రావు స్వచ్ఛందంగా 20 లక్షలు ప్రకటించడంపై కావలిలో చర్చనీయాంశానికి దారితీసింది. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ కామంచి సుబ్బారావు, బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు, ప్రముఖ రియల్టర్ ఎన్.యం.కె.నాయుడు, దూదేకుల సంఘం నేత షేక్ చెన్నయ్య, సిఎస్ డిటి మలిశెట్టి సురేష్‌బాబు, సువర్ణ హోమ్ నీడ్స్ శ్రీనివాసులు, డాక్టర్ మాధవరెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు వేలూరు జయచంద్రనాయుడు, గాదంశెట్టి వేణుగోపాల్, బ్రైట్ వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా పనిచేస్తున్న సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు



**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 26 ప్రభాతవార్త** స్పందన విజ్ఞప్తులను పరిష్కరించకుండా మొక్కుబడిగా పరిశీలించి మూసివేస్తున్న సచివాలయ సిబ్బందిపై క్రమశిక్షణాచర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబు హెచ్చరించారు. శుక్రవారం ఆయన నెల్లూరు కార్పోరేషన్ పరిధిలోని అరుణమ్మవీధి, బాలాజీనగర్ సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి రికార్డులను. సిబ్బంది హాజరును పరిశీలించిన ఆయన అక్కడి సిబ్బందితో మాట్లాడారు. ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుండి 5 సాయంత్రం 5 గంటల వరకు ప్రతి సచివాలయంలో స్పందన కార్యక్రమం విధిగా నిర్వహించాలన్న ఆయన వచ్చిన విజ్ఞప్తులను నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలన్నారు. కేవలం మొక్కుబడిగా సమస్యను పరిష్కరించినట్టుగా చూపి ఆయా దరఖాస్తులను మూసివేయడం తగదన్నారు. ఒకే సమస్య మళ్ళీ మళ్ళీ వస్తుంటే సదరు సమస్యను నాణ్యతగా పరిష్కరించలేదని అర్ధమన్న కలెక్టర్ ఈ నేపధ్యంలో స్పందనకు వచ్చే ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సమస్య మూలాల్లోకి వెళ్ళి పరిష్కరించాలన్నారు. తర్వాత గృహనిర్మాణ పురోగతి గురించి ఇంజనీరింగ్ సహాయకులతో మాడ్లాడిన చక్రధర్‌బాబు గృహ నిర్మాణాలకు సంబంధించి దశలవారీ పురోగతిపై ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. నిర్దేశించిన మేరకు లక్ష్యసాధనకు కృషిచేయాలన్న ఆయన లబ్దిదారులకు నిరంతరం అందుబాటులో వుంటూ గృహాల నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జగనన్నతోడు-జగనన్న చేయూత పథకాలు ప్రారంభమైన వారం రోజులలోపు లబ్దిదారుల అకౌంట్లలో నగదు జమ కావాలన్న కలెక్టర్ ఈ క్రమంలో ఏమైనా ఇబ్బందులు తలెత్తితే మునిసిపల్ కమీషనర్ దృష్టికి తీసుకుపోవాలన్నారు. సచివాలయ పరిధిలోని ఆయా పథకాల లబ్దిదారులందరికీ నగదు జమ అయిందీ..లేనిదీ తెలుసుకోవాల్సిన బాధ్యత ఆ సచివాలయ సిబ్బందిపై వుందన్నారు. ఇక 18 నుండి 50 సంవత్సరాలలోపు వయస్సున్న అందరికీ కోవిడ్ బూస్టర్‌డోస్ అందించాలన్న చక్రధర్‌బాబు ఈ ప్రక్రియ నూరుశాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఓటర్‌కార్డుతో ఆధార్‌కార్డు అనుసంధానం చేసే ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలన్న చక్రధర్‌బాబు ప్రజల నుండి సేకరించిన ఆధార్ సమాచారాన్ని సంబంధిత సూపర్‌వైజర్లకు జాగ్రత్తగా అందించి భద్రపరచాలన్నారు. ఇక పారిశుద్ధ్యంపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్న కలెక్టర్ ప్రతిరోజూ సచివాలయ సిబ్బంది వారి పరిధిలోని వీధులను విధిగా పరిశీలించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకొనేందుకు వెనుకాడేది లేదన్న ఆయన పారిశుద్ధ్య నిర్వహణపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పిస్తూ తడిచెత్త-పొడిచెత్తను వేర్వేరుగా తరలించాలన్నారు. నెల్లూరు నగర కమీషనర్ హరిత తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబరు నెలాఖరు నాటికి పక్కా గృహాల నిర్మాణం పూర్తి చేయాలి



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బోగోలు మండలంలో జగనన్న లేఅవుట్లలో పక్కా గృహాలు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మంజూరైన పక్కా గృహాలను ఈ ఏడాది అక్టోబరు 31 నాటికి నూటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్, మండల ప్రత్యేకాధికారి వెంకట్రావు ఆదేశించారు. బోగోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఇటీవల జిల్లాకు డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్‌గా నియమితులైన వెంకట్రావు మండల ప్రత్యేకాధికారి హోదాలో తొలిసారి సమీక్షా సమావేశం నిర్వహించారు. పక్కా గృహాల నిర్మాణాలపై జరిగిన సమీక్షలో పలు సచివాలయాల టెక్నికల్ అసిస్టెంట్లు లేఅవుట్లలో లబ్దిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు నీటి కొరత తీవ్రంగా వుందని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరావుతో మాట్లాడుతూ రెండు రోజుల్లోగా ఏ లేఅవుట్లలో అయితే నీటి కొరత వుందో అక్కడ యుద్ధప్రాతిపదికపై మండల పరిషత్, గ్రామ పంచాయతీల నిధుల నుండి బోర్లు వేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ గృహ నిర్మాణ కార్యక్రమం మందకొడిగా సాగడం పట్ల జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తితో వున్నారని ఇందుకోసం మండలంలో అందరూ సమన్వయంగా పనిచేసి ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ సిబ్బందితో కూడా ఎన్‌ఆర్‌ఇజిఎస్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో ఆర్.గోవిందరావు, హౌసింగ్ ఎఇ వెంకటయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ శ్రీనివాసరావు, నాగులవరం సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ మద్దిబోయిన వీరరఘు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌పై నిందితుల దాడి

**వెంకటాచలం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** వెంకటాచలం పోలీసుస్టేషన్‌పై చోరీ అనుమానితులు దాడి చేసి రణరంగం సృష్టించిన సంఘటన శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల మేరకు.. కసుమూరు అద్దె గృహంలో చోరీ జరిగిందని ఫిర్యాదు రావడంతో శుక్రవారం పోలీసులు కసుమూరుకు చేరుకుని చోరీ అనుమానితులైన ముగ్గురు యువకులు, ఒక మహిళను అదుపులోకి తీసుకుని వెంకటాచలం పోలీసుస్టేషన్‌కు తరలించారు. అయితే వారు తాము చోరీ చేయలేదని పోలీసులతో వాగ్వాదానికి దిగి పోలీసుస్టేషన్‌లో ఉన్న అద్దాలు ధ్వంసం చేసి అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు. దీంతో డ్యూటీలో ఉన్న పోలీసులు వారిని అడ్డుకునే ప్రయత్నం చేయగా కానిస్టేబుల్‌పై అద్దం గ్లాసుతో హత్యాయత్నానికి ప్రయత్నించారు. దీంతో వెంటనే స్టేషన్ సిబ్బంది ఎస్ఐ అయ్యప్పకు సమాచారం అందించారు. అందరూ చూస్తుండగా ఎస్ఐ అయ్యప్ప ధైర్యం చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ తతంగాన్ని అక్కడున్న ప్రజలు బిత్తరపోయి చూస్తూ ఉండిపోయారు.

## అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టివేత



**వెంకటాచలం, ఆగస్టు 26, ప్రభాతవార్త:** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ముఠాను వెంకటాచలం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వెంకటాచలం టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం సాధారణ తనిఖీ నిర్వహిస్తుండగా పోలీసులను చూసి స్కార్పియో వాహనం అతి వేగంగా వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు స్కార్పియో వాహనాన్ని ఆపే ప్రయత్నం చేయగా వాహనం ఆపకుండా వెళ్లారు. పోలీసులు తమ వాహనంలో స్కార్పియో వాహనాన్ని వెంబడించి వాహనాన్ని పట్టుకున్నారు. వాహనాన్ని పరిశీలించగా వాహనంలో 62 కేజీల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. ఈ క్రమంలోనే వాహనంలో ఉన్న వ్యక్తులు పరారయ్యారు. దీంతో పోలీసులు వాహనాన్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీరాజరాజేశ్వరి దేవస్దానంలో వైభవంగా లక్షకుంకుమార్చన





**నెల్లూరు ఆగస్టు 26 ప్రభాతవార్త-హరనాధపురం** నగరంలోని స్దానిక దర్గామిట్టనందు వెలసియున్న శ్రీరాజరాజేశ్వరి అమ్మవారి దేవస్దానంలో ఐదవ శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని అమ్మవారికి విశేషపూజలు, సామూహిక లక్షకుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ మొక్కులు సమర్పించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు సురావఝల రఘు రామమూర్తి, వేద పండితులు అవ్వారి వెంకట రామకృష్ణ శర్మ, ఉపప్రధాన అర్చకులు కుప్పచ్చిరవీంద్ర, అర్చకస్వాములు పాల్గొని అమ్మవారికి నివేదనలు సమర్పించారు. దేవస్దానం సహాయ కమీషనర్, కార్యనిర్వహణాదికారి వెండిదండి శ్రీనివాసులరెడ్డి చైర్మన్‌రత్నం జయరాం, ధర్మకర్తల మండలి సభ్యులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. నగర కార్పొరేషన్ కమీషనర్ హరిత అమ్మవారిని దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ మర్యాదలతో దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ కార్యక్రమం జరిగింది.

# ముందర పొట్టెమ్మ, గంగమ్మ తల్లికి కుంభాభిషేకం





**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారిపాళెం సమీపంలో వెలసియున్న భక్తుల కల్పవల్లి శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లి, దేవతాసహిత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి కుంభాభిషేక తిరునాళ్ళలో శుక్రవారం భక్తులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముందర పొట్టెమ్మను, గంగమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాలకు సముద్ర స్నానం, యోగిని, నవగ్రహక్షేత్ర పాలన, సర్వతోభద్ర మండల దేవతా వాస్తు, మండపరాధనలు, లక్ష్మీగణపతి హోమం, గ్రామ దేవతా మాల మంత్ర హోమాలు నిర్వహించారు. భక్తులు అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్ళ సందర్భంగా అమ్మవార్ల ఆలయాలను విద్యుత్ దీపాలతో, పూలతో అలంకరించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు అమ్మవార్లను దర్శించుకొని తరించారు. వెంకటేశ్వరపురం వారిచే నిర్వహించిన కోలాట, భజన కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

**అమ్మవార్లను దర్శించుకున్న బీద దంపతులు...**

భక్తుల కల్పవల్లిలు అయిన ముందర పొట్టెమ్మ, గంగమ్మ తల్లుల తిరునాళ్ల సందర్భంగా రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, ఆయన సతీమణి మంజులమ్మలు అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి వీరి చేత అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవార్ల ప్రసాదాన్ని అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు బీద మస్తాన్‌రావు దంపతుల్ని ఘనంగా సత్కరించారు. కావలి బిపిఎస్ అధినేత బెజవాడ ప్రకాష్‌రావు, ఐయంఎ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్, పెదపట్టపుపాళెం మాజీ సర్పంచ్ నాగనగారి శ్రీనివాసులు, మద్దూరుపాడు మాజీ సర్పంచ్ రావులకొల్లు బాలకృష్ణ, తుమ్మలపెంట, అన్నగారిపాళెం గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో దళితులు బతికేందుకు వీలు లేకుండాపోతోంది




**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితులు బతికేందుకు వీలు లేకుండా ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి కుట్ర పన్నుతున్నారని, ఈ దళిత ద్రోహి వెంటనే గద్దె దిగాలని బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసె దేవానంద్ డిమాండ్ చేశారు. బిజెపి ఎస్సీ మోర్చ ఆధ్వర్యంలో కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరులో దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని శుక్రవారం కావలి ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి నేతలు బైఠాయించి గందరగోళం సృష్టించారు. రాష్ట్రంలో ప్రతి నిత్యం దళితులపై దాడులు, దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయని దేవానంద్ దుయ్యబట్టారు. వైసిపి జగన్‌రెడ్డి పాలనలో ముసునూరులో దుగ్గిరాల కరుణాకర్ వైసిపి నేతల వేధింపులకు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. సూసైడ్ నోట్‌లో వైసిపి నేతలు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిల వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నానని దుగ్గిరాల కరుణాకర్ రాశాడన్నారు. కరుణాకర్ మృతి చెంది ఏడు రోజులు కావస్తున్నా కారుకుల్ని ఈ పోలీసులు ఇంకా అరెస్ట్ చేయకపోవడం అత్యంత దారుణమన్నారు. ఈ రాష్ట్రంలో 424 మంది దళితులు రకరకాల కోణాలలో హత్యచేయబడ్డారన్నారు. ముఖ్యమంత్రి నివాసానికి వెళ్లే దారిలో దళిత మహిళలపై అత్యాచారానికి పాల్పడ్డారన్నారు. దళితుల భూములు లాక్కోవడం, దాడులు చేయడం, హత్య చేయడం, తప్పుడు కేసులు పెట్టడం జగన్‌రెడ్డి పాలనలో నిత్యకృత్యమయ్యాయని దుయ్యబట్టారు. విశాఖపట్నం డాక్టర్ సుధాకర్ నుంచి కావలి ముసునూరు కరుణాకర్ వరకు వైసిపి నేతల, పోలీసుల వల్ల ఎంతో మంది దళితులు హత్యకు, ఆత్మహత్యలకు గురయ్యారన్నారు. ఇంతటితో రాష్ట్ర ప్రభుత్వం ఫుల్‌స్టాప్ పెట్టకపోతే దళితుల కన్నెర్రకు ఈ ముఖ్యమంత్రి గురి కావాల్సి వస్తుందని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గుండ్లపల్లి భరత్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ వైసిపి నేతలు వేధించి ఆత్మహత్య చేసుకునేలా చేశారన్నారు. సూసైడ్ నోట్‌లో మృతుడు రాసిన వైసిపి నేత, శ్రీశైలం దేవస్థానం బోర్డు డైరెక్టర్ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డిలనే వెంటనే అరెస్ట్ చేయాలన్నారు. కావలి నియోజకవర్గంలో అరాచక, దోపిడీ పాలన సాగుతుందన్నారు. కరుణాకర్ చనిపోయి ఇన్ని రోజులైనా ఈ వైసిపి నేతల్ని ఎందుకు అరెస్ట్ చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఈ ఇద్దరు బెంగుళూరులో హాయిగా వున్నారని పోలీసులు ఎందుకు తీసుకురాలేకపోతున్నారని భరత్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. మీరు అరెస్ట్ చేస్తారా బెంగుళూరులో బిజెపి నేతల్ని పంపి పట్టుకురమ్మంటారా అంటూ ఆయన పోలీసులను నిలదీశారు. భారీగా పోలీసులు మోహరించి బిజెపి నేతల నిరసన నినాదాల బైఠాయింపు కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకు ప్రయత్నించారు. ఉద్రిక్తత వాతావరణం చోటుచేసుకుంది. కొద్దిసేపు బిజెపి నేతలకు, పోలీసులకు తోపులాట సాగింది. కరుణాకర్ కుటుంబానికి 50 లక్షలు తక్షణ సాయం చేయాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. ఐదెకరాల భూమి ఇవ్వాలన్నారు. మృతుడి ఇద్దరు పిల్లల్ని డిగ్రీ వరకు చదవించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంచిపాక కమల, రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు కందుకూరి వెంకట సత్యనారాయణ, ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు వాసు, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రేమ్‌కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, వంశీధర్‌రెడ్డి, బిజెపి కావలి పట్టణ అధ్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం, బిజెపి మహిళా నేత పద్మావతి శ్రీదేవి రాయల్, ఎస్సీ మోర్చ, బిజెపి రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశం29న

**వింజమూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** వింజమూరు మండల సర్వసభ్య సమావేశం ఈనెల 29 సోమవారం ఎంపిడిఒ వి.స్వరూపరాణి తెలిపారు. ఎంపిపి అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో మండల పరిధిలోని అన్ని శాఖల అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందన్నారు. అధ్యక్షుని అనుమతితో ఇతర అంశాలపై చర్చా కార్యక్రమం ఉంటుందన్నారు . ఈ సమావేశానికి మండల స్థాయి అధికారులు తమ తమ శాఖల ప్రగతి నివేదికలను సమావేశానికి ముందుగా అందజేయాలన్నారు. కావున ఈ సమావేశానికి జడ్పీటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

## ఇంటినిర్మాణం కూలేలా ఉంది -ఆదుకోండి సారూ



**వింజమూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** వింజమూరు మండలం చంద్రపడియకు చెందిన వేమూరు అశోక్ తన తల్లిదండ్రులు కట్టించిన ఇంటి పైభాగాన ఉన్న ఇంటివారు తమ ఇంటి వెనుక కాలువ తీసి నీటిని పంపిస్తున్నారని దాంతో తన ఇళ్ళు కూలేలా ఉందని అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని అశోక్ అధికారులను వేడుకుంటున్నాడు. చంద్రపడియ-దూబగుంటకు వెళ్ళే ప్రధాన రహదారి ప్రక్కనే 30ఏళ్ళ క్రితం అశోక్‌తండ్రి ఇంటిని నిర్మించుకొని జీవనం సాగిస్తున్నాడు. కొన్నేళ్ళక్రితం అశోక్ తల్లిదండ్రులు మృతిచెందడంతో అశోక్ జీవనోపాదికోసం వేరొక ప్రాంతానికి వెళ్ళిన సమయంలో ఇంటి వెనుకభాగంలో 4అడుగుల మేర కాలువ తీసి నీటిని వదలడంతో ప్రవహించే నీటి వలన తమ ఇంటి గోడలు పగుళ్ళు ఇచ్చాయని ఈ విషయంపై అనేకమార్లు రెవెన్యూ అధికారులకు తెలిపానన్నారు. గతంలో ఈ కాలువ విషయంలో వివాదం ఏర్పడితే రెవెన్యూ అధికారులు పోలీసుల సాయంతో కాలువ తీయడాన్ని ఆపివేశారన్నారు. మళ్ళీ కాలువ తీయడంతో తాను తమకు తెలియజేస్తున్నా మన్నారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి గ్రామానికి వెళ్ళి గ్రామస్తులను విచారించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు తెలియజేసి వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

## రేవునూరి కి కన్వీనర్ పదవి



**వింజమూరు, ఆగస్ట్26, ప్రభాతవార్త:** వింజమూరు మండల వైఎస్ఆర్‌సిపి నూతన కన్వీనర్‌గా వింజమూరు పంచాయతీ పరిధిలోని కొత్తూరుకు చెందిన రేవునూరి శ్రీనివాసులురెడ్డిని నియమించినట్లు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. నూతన కన్వీనర్ గా ప్రకటించిన అనంతరం రేవునూరి శ్రీనివాసులురెడ్డి తన సన్నిహితులతో కలసి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే మేకపాటి శ్రీనివాసులురెడ్డి ఆశీస్సులతో పార్టీ అధ్యక్షులు వైకాపా పెద్దల దీవెనలతో ఈ పదవికి తాను ఎంపికైనట్లు తెలిపారు. మండల ప్రజల సమస్యల పరిష్కారానికై తన శాయశక్తుల కృషి చేస్తానని , మండలంలోని సీనియర్ నాయకుల సహాయ సహకారాలతో 2024లో వైఎస్ఆర్‌సిపి గెలుపుకు మరింత కృషి చేస్తామన్నారు. తనకు పదవి రావడం పట్ల కృషి చేసిన మండల నాయకులకు, కార్యకర్తలకు , యువతకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ ఛైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, భోజనపు గోపి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, కంభం రఘునాథరెడ్డి లు నూతన కన్వీనర్‌ను అభినందించారు.

# ఈక్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలి



**కొండాపురం, ఆగస్టు26, ప్రభాతవార్త:** ఈక్రాపును రైతులందరూ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయాదికారిణి ప్రసూన తెలిపారు. శుక్రవారం ఆమె పార్లపల్లిలో వేసిన సజ్జ పంటను పరిశీలించి మాట్లాడుతూ రైతులు సీజన్ వారీగా ఏపంటవేసినా ఆపంటను ఈక్రాపు చేయించుకోవాలన్నారు. మీసమీప రైతు బరోసాకేంద్రాలలో ఈక్రాపు చేయించుకోవాలన్నారు. ఈక్రాపు చేయించినందువ్ల రైతులకు అపార సష్ట ఇతర నస్టాలు వచ్చినా ప్రభుత్వం ఇచ్చే పారితోషికానికి అర్హులౌతారని చెప్పారు. ఆవున ప్రతి ఒక్కరు ఈక్రాపు తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు.

## ఒ.టి.ఎస్‌ను త్వరితగతిన పూర్తిచేయించాలి



**కొండాపురం, ఆగస్టు26, ప్రభాతవార్త:** కొండాపురం మండలంలో పెండింగులో వున్న ఒ.టి.ఎస్‌ను త్వరితగతిన పూర్తిచేయించాలని ఎం.పి.డి.ఒ బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం ఎం.పి.డిఒ కార్యాల యం లో సచివాలయ స్తాయి అదికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ముందస్తుగా గ్రామాలకు వెళ్ళి పెండింగులో వున్న ఒ.టి.ఎస్ ఇళ్ళ యజమానులకు ముందుగా అవగాహన కల్పించి వారిని మెప్పించి ఒ.టి.ఎస్ కట్టించాలన్నారు.

## ఆదరణ కేంద్రంలో మదర్ ధెరిసా జన్మదిన వేడుకలు




**బిట్రగుంట, ఆగస్టు26, ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూ రులో భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రంలో శుక్రవారం మ దర్ ధెరిసా జన్మదిన వేడుకలు నిర్వాకుడు కె.సిం హాద్రిరావు అద్వ ర్యంలో జరిగాయి. ఈసందర్బంగా ఆమె చిత్రపటానికి పూలమాలలువేసి నిరాశ్రయు లకు ఆమె చేసిన సేవల్ని కొనియాడా రు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.ఆర్ స్వచ్చందసేవా సంస్త అద్యక్షుడు ఎస్.కె అహమద్ బాషా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు నిత్యావసర వస్తువులు వితరణ




**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో సంయుక్త సేవా సంస్థ ఉచిత కు ట్టు శిక్షణా కేంద్రంలో శుక్రవారం నలుగురు నిరుపేద మహిళలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు, బియ్యాన్ని అందజేశారు. కావలి పట్టణంలోని లక్ష్మి ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆఫ్ కాలేజి ఆఫ్ ఫిజియోథెరిపిలో ద్వితీయ సంవత్సరం బిపిటి కోర్సును చదువుతున్న సి.నాగరాజు జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ నిరుపేదలకు వస్తువుల్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా రెడ్‌క్రాస్ కార్యవర్గ సభ్యులు గంధం ప్రసన్నాం జనే యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.అ జిత్‌బాబు, ప్రధానోపాధ్యాయులు నేలటూరి శివప్ర సాద్‌రెడ్డి, సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్య క్షులు గంగపట్నం సురేంద్రలు పాల్గొని మాట్లాడారు. విద్యతో పాటుగా సామాజిక బాధ్యతను అవ లంభిస్తున్న నాగరాజుకు అభినందనలు తెలిపారు. పుట్టిన రోజు శుభాకాంక్షలు అందజేశారు.

# జొన్నవాడ కామాక్షితాయి సన్నిధిలో శ్రావణ లక్ష్మీ వ్రతం



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్బంగా స్వామి అమ్మవార్లను భక్తులు అధిక సంఖ ్యలో దర్శించుకున్నారు. ఈ సంద ర్బంగా ఉదయం శ్రీవార్లకు ప్రత్యేకాభిషేకం నిర్వ హించారు. అలాగే పుష్పాలంకరణ గంగా కామాక్షి స మేత శ్రీమల్లికార్జునస్వామి వార్ల నిత్యకల్యాణోత్స వం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ముతై దువులు వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వ హించారు. అమ్మవారికి ప్రత్యేక హారతులు, నివేదనలు చేశారు. ఈకార ్యక్రమంలో దేవస్దాన చైర్మన్ పుట్టా లోక్ష్మి సుబ్రమణ్యంనాయుడు, పుట్టా లక్ష్మి కాం తమ్మ, దేవస్దాన కార్యనిర్వహణాధికారి డబ్బుగుంట వెంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరు వాయిపాటి నందకుమార్, గుమ్మ రఘురామయ్య, ముంగరశివకుమార్, ఆలయ అర్చకులు భక్తులు,

# దేశానికి జస్టిస్ ఎన్.వి.రమణ చేసిన సేవలు ఎనలేనివి

**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ఎన్.వి.రమణ దేశానికి అందించిన సేవలు ఎనలేనివని తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తెలిపారు. ఆమె శుక్రవారం మాట్లాడారు. సిజెఐగా 224 మంది న్యాయమూ ర్తుల ను నియమించి న్యాయ పరిరక్షణలో తనదైన ముద్ర వేసుకున్నార న్నారు. న్యాయమూర్తిగా తమ బెంచిపై వచ్చిన కేసుల్ని పరిష్కరించడమే గాక సమాజ హితం కోసం ఆయన చేసిన సూచనలు ఎంతో అమూల్యమైనవని కొనియాడారు. సుప్రీంకోర్టులో 11 మంది జడ్జిలను, హైకోర్టులో 15 మంది ప్రధాన న్యాయమూర్తులను నియమించడం ఆయన గొప్పతనానికి నిదర్శనమన్నారు. ప్రముఖమైన పెగాసస్, రాజద్రోహం వంటి కేసులలో విలక్షణమైన తీర్పులు ఇచ్చి జస్టిస్ ఎన్.వి.రమణ న్యాయ చరిత్రలో ప్రత్యేకతను చాటిచెప్పారన్నారు. నూతలపాటి వంశానికే గాక అమ్మ గుంటుపల్లి వంశానికి ప్రపంచ వ్యాప్తంగా కీర్తి ప్రతిష్టలు తెచ్చారన్నారు. సిజెఐగా నేడు పదవీ విరమణ చేస్తున్న జస్టిస్ ఎన్.వి.రమణ శేష జీవితం ఆనందంగా సాగాలని ఆమె తిరుమల వెంకటేశ్వరస్వామి వేడుకుంటున్నట్లు తెలిపారు.

# వైభవంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం

**విడవలూరు ఆగష్టు 26 ప్రభాతవార్త** శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని దేవాలయాన్ని మహిళలతో కిటకిటలాడాయి. విడవలూరు మండలం రామతీర్థం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ కామాక్షిదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆద్వర్యంలో ముందుగా ఆలయంలో స్వామి అమ్మవార్లకు అర్చకులు శ్రీకాంత్ శర్మ, శ్రీనివాసశర్మ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున మహిళలు సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. భక్తి శ్రద్దలతో మహిళలు అమ్మవారి ప్రతిరూపంగా పసుపు ముద్దను ఏర్పాటు చేసి కుం కుమతో అభిషేకించి స్వామి అమ్మవార్లను దర్శిం చుకొని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థ ప్ర సాదాలు అందజేశారు. ఈ కార ్యక్రమంలో ఆలయ ఇఒ రామకృష్ణా, ఆలయ సిబ్బంది వెంకటేశ్వర్లు ,ధరకర్తల మండలి సభ్యులు భక్తులు పాల్గోన్నారు.

# వైభవంగా కలువాయిమ్మకు సారే

కలువాయి ఆగష్టు 26 ప్రభాతవార్త ్లువాయి గ్రా మశక్తి స్వరూపిణి శ్రీకలువాయమ్మ తల్లిఅమ్మ వారి దేవస్దానం ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు శ్రావణమాసం చివరి శుక్రవారం సందర్బంగా సారె పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు:సక్రవారం శ్రావణమాససారే కార్యక్రమంలో భాగంగా భక్తులు, దాతల సహకారంతో అమ్మవారి ఆలయం నందు పూజా సామాగ్రిని ఉంచి ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని భక్తులు సేవా కార్యక్రమంలో పాల్గొని సారె ఏర్పాటును నిర్వహించారు. సాయింత్రం గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున ఆలయం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించి అమ్మవారి సారేను స్వీకరించారు. సుమారు 5 వందల మంది మహిళలకు దేవస్దానం వారు సారే అందించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉత్స వమూర్తి వద్ద మహిళలు విశేష దీపాలంకరణ నిర్వహించి భజన కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో భక్తులకు తీర్ద ప్రసాదాలు ఆలయ పూజారులు అందజేశారు. ఈ కలువాయమ్మ తల్లి సేవా బృందం సబ్యులు కార్యక్రమంలో పాల్గోని సేవలు నిర్వహించారు.

## ఏపిడబ్ల్యూజె ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**నెల్లూరుటౌన్,ఆగస్టు 26 ప్రభాతవార్త** ఏపిడబ్ల్యూజే,మెడికొవర్ ఆసుపత్రి సహకారంతో ఈనెల 27న ఉదయం 9గంటలకు మెడికల్ క్యాంపు జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ గౌరవాధ్యక్షులు ఎ.జయప్రకాష్,అధ్యక్షులు ఐ.వెంకటేశ్వర్లు,నెల్లూరు మెడికొవర్ సెంట్రల్‌హెడ్ డాక్టర్ గణేష్‌నాగిరెడ్డిలు తెలిపారు.స్థానిక ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ వారు మాట్లాడుతూ శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు మెడికల్ క్యాంప్ జరుగుతుందన్నారు.గుండె,శ్వాసకోశ,గైనకాలజిస్టు,జనరల్ వైద్యులు పరీక్షలు నిర్వహించి మందులు అందజేయడం జరుగుతుందన్నారు.జర్నలిస్టులు,వారి కుటుంభాలు క్యాంపును సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈసమావేశంలో యం.వి యస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గోన్నారు.

## ఈక్రాప్ పంట నమోదులో అవకతవకలు లేకుండా చూడండి



**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బోగోలు మండలంలో ఈక్రాప్ పంట నమోదులో ఎలాంటి అవకతవకలు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి సుధాకర్‌రాజు ఆదేశించారు. మండలంలో శుక్రవారం ఎబికండ్రిక, నాగులవరం గ్రామాలలో సాగుచేస్తున్న వరి, వేరుశనగ, పత్తి పంటల విస్తీర్ణ రకాలను, ఈక్రాప్ చేస్తున్న ప్రక్రియను ఆయన తనిఖీ చేశారు. ఈక్రాప్ నమోదు చేసుకుంటే రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధరతో పాటు వ్యవసాయ బీమా, పంట రుణాలు కూడా పొందవచ్చునన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారిణి ఎస్.విజయలక్ష్మి, విస్తర్ణాధికారి అశోక్, రైతులు పాల్గొన్నారు.

## 30న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**బిట్రగుంట, ఆగస్టు 26 ప్రభాతవార్త** బోగోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 30వ తేదిన మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జరుగుతుందని కావున సంబంధిత శాఖల అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికలను ఈ నెల 28వ తేదిలోగా సిద్ధం చేసి కార్యాలయంలో సమర్పించాలని ఇన్‌చార్జ్ ఎంపిడివో ఆర్.గోవిందరావు ఆదేశించారు.

## ఋణాలపై రైతులకు అవగాహన



**జలదంకి,ఆగస్టు26,ప్రభాతవార్త:** యూనియన్ బ్యాంక్ పరిదిలో ఒక్క వ్యవసాయ రుణాలే కాకుండా ఇతర ఋణాలు కూడా అందజేస్తున్నటుల జలదంకి బ్రాంచ్ మేజేజర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు.శుక్రవారం జలదంకిలో రైతులకు వ్యవసాయ ఋణాలు అంశంపై అవగా హనా సదస్సు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్షకులు వ్యవసాయ రుణాలు సకాలంలో చెల్లించి తమ క్రిడిట్ స్కోరు పెరుగుతుందన్నారు.తద్వారా పాడి,వా హన,మేకలు ,గొర్రెలు,పౌల్ట్రీ ఫామ్,పండ్ల,పూలతోటలు,మహిళా సంఘాల రుణాలతో పాటు ఇతరత్రా పొందవచ్చన్నారు.అంతే కాకుండా ప్రభుత్వం నుంచి వచ్చే ఋణ మాఫీలకు అర్హులౌతారని చెప్పారు.ఇలా ఒకటేమిటి రైతులు,వినియోగదారుల సేవలలో తరించేందురు మేము ఏల్లప్పుడూ సిద్దంగావుంటామని ఆయన ఉద్గాటించారు.కావున అందరూ ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పిలుపు నిచ్చారు.పీల్డ్ ఆఫీసర్ శ్రావ్య మాట్లాడుతూ రైతుల వద్దకే బ్యాంకింగ్ సేవలుఅందిస్తున్నట్లు వివరించారు మండల వ్యవసాయాదికారిణి శైలజ మాట్లాడుతూ ప్రస్తుతం రైతుబరోసా కేంద్రాల ద్వారా అన్ని సేవలు అందిస్తున్నామని అన్నారు.విత్తనాల నుంచి కోనుగోలు వరకు రైలకు ఎల్లప్పుడు అందుబాటులో వుంటున్నామన్నారు.రీక్రాప్ బుకింగ్ తప్పనిసరని కావున సున్నావడ్డీ,రైతు బరోసా,పంట ఋణాలు తదితరాలు అందాలంటే ఈక్రాప్ చేసుకొని వుండాలన్నారు.కౌలు రైతులు వి.ఆర్.ఒ మంజూరు చేసిన కౌలు సర్ఫిఫికేట కలిగివుండాలని అన్నారు.మండలంలోని అన్ని ఆర్.బి.కెలలో సబ్సిడీపై జీలుగ,పిల్లి పెసర పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో వుండాయని కావున కావలసిన రైతాంగం సంప్రదించాలని కోరారు.కార్యక్రమంలో పలువురు రైతులు,స్వయం సహాయక సంఘాల మహిళలు,వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వమాత మదర్ ధెరిసా



**జలదింకి,ఆగస్టు26,ప్రభాతవా్తః** తన సామాజిక సేవలద్వారా ప్రపంచ స్తాయి గుర్తింపుపొంది అందరికి అమ్మఅయి మదర్ ధెరిసా విస్వమాతగా కొనియాడబడిందని హ్యాపీ సేవాసంస్త అద్యక్షుడు ఘనీబాషా అన్నాడు.శుక్రవారం జలదంకి మండలం జమ్మలపాళెం ఎస్.సి కాలనీ ప్రాదమిక పాఠశాలలో మదర్ ధెరిసా జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈసందర్బంగాఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అనాదలు,కృష్టు వ్యాధిగ్రస్తులను అక్కున చేర్చుకొని ఆదరించి జీవితాంతం సేవలందించినమాతృమూర్తని శ్లాఘించారు.అమ్మ జీవితం అందరికి ఆదర్శప్రాయమన్నారు.కావలి న్యాయస్తానాల స్వఛ్చభారత్ కమిటి సభ్యులు ఎం.మాలకొండారెడ్డి మాట్లాడుతూ మదర్‌ధెరిసా విదేశాలలోజన్మించి కలకత్తా కేంద్రంగా దేశంలోని పలు ప్రాంతాలలో వ్యాదిగ్రస్తులకు సేవలు అందించి ప్రార్దించే పెదవులకన్నా సాయం చేసే చేతులు మిన్నా అని నిరూపించిన గొప్ప మానవతావాది గా నిలిచారని అన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయురాలు జయలక్ష్మి,అంగన్‌వాడీ వర్కర్ మౌనిక,ఎ.ఎన్.ఎమ్ శాంతకుమారి,ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు నిధుల లేమి



**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** దేశానికి పట్టు కొమ్మలు గ్రామాలని, గ్రామాలు అభివృద్ధి చేందితేనే రాష్ట్రాభివద్ధి సాధ్యమౌతుందని, అలాంది జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు నిధుల లేకుండా చేశారని, ఇక రాష్ట్రం అభివృద్ధిలోకి రావాలంటే ఏలా సాధ్యమౌతుందని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘ నిధులను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని పంచాయతీల విధులను గ్రామ సచివాలయాలు, వాలంటీర్లకు అప్పచెప్పడంతో గ్రామాల అభివృద్ధి అగమ్యగోచరంగా మారిందన్నారు. రాష్ట్రంలో జగన్ సీఎం అయిన తరువాత కేంద్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు ఇచ్చిన 14,15 ఆర్థిక సంఘ నిధులు రూ.7,600 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించి, తమ అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. ఇది ఆర్థిక సంఘ నియమ నిబంధనలకు విరుద్ధమన్నారు. ఆర్థిక సంఘం నిధులు దారి మళ్ళించడం వల్ల ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్‌లు గ్రామాల అభివృద్ధికి చిన్న పనులు కూడా చేయలేకపోతున్నారని వెల్లడించారు. కేంద్రం ఆదేశించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వానికి వినతిపత్రం సమర్పించిన మీదట, కేంద్ర ప్రభుత్వం దారి మళ్ళించిన నిధులు గ్రామ పంచాయతీ ఖాతాల్లో జమ చేయాలని, అదే విధంగా గ్రామ పంచాయతీలలో ప్రత్యేక ఖాతాలు తెరిపించాలని రాబోయే రోజుల్లో వచ్చే ఆర్థిక సంఘ నిధులు నేరుగా ఆ గ్రామ పంచాయతీల ఖాతాల్లో జమ చేస్తామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించిందన్నారు. గ్రామ పంచాయతీల పేరిట ప్రత్యేక ఖాతాలు తెరిచినందున విడుదల రాబోయే 15వ ఆర్థిక సంఘ నిధులు వస్తాయనే ఉద్దేశ్యంతో తమ సొంత డబ్బులతో పనులు చేసిన సర్పంచ్‌లు ఆ నిధులు కూడా రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని చేజర్ల మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్రంలోని సర్పంచ్‌లందరూ పార్టీలకు అతీతంగా ఏకమై తమ నిధులు, విధులకోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. లేదంటే ప్రజల నుంచి ఎన్నికైన గ్రామ సర్పంచ్‌లు ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోతారని వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. సర్పంచుల పోరాటాలకి దిగాలని వారి ఉద్యమానికి రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ అండగా ఉంటుందని ఆయన తెలిపారు.

## సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పడుగుపాడు సహకార సొసైటీని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ డి. నిరంజన్‌బాబురెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ ప్రాంగణంలో నాబార్డ్ నిధులు 23.75 లక్షలతో గోదాము నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ ప్రాంతాన్ని ఆయన సొసైటీ చైర్మన్ ఆర్. మల్లికార్జున్‌తో పరిశీలన చేపట్టారు. ఇప్పటికే సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. అదేవిధంగా సొసైటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బ్యాంకు ద్వారా కూడా బంగారు ఆభరణాలపై రుణాలు అందజేయడం పట్ల ఆయన ప్రత్యేకంగా సొసైటీ అధికార సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గోవర్ధన్‌రెడ్డి, నేతలు శివకుమార్‌రెడ్డి, ప్రసాద్, తదితరులు ఉన్నారు.

## ఆధార్ స్పెషల్ డ్రైవ్



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరు మండలం ఇనమడుగు సెక్టార్ పరిధిలోని లేగుంటపాడు గ్రామ పంచాయతీలో శుక్రవారం ఆధార్ స్పెషల్ డ్రైవ్ క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపును పోస్టల్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ , గ్రామ సర్పంచ్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పంచాయతీ పరిధిలో 5 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రత్యేకంగా ఆధార్‌క్యాంపు ఏర్పాటుచేసి వారందరికీ ఆధార్ కార్డులువచ్చేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు.ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ కార్యకర్తలు ఉన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం చూపకుండా స్పందనలో వచ్చే అర్జీల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరు గ్రామపంచాయతీ పరిధిలోని 4,5 గ్రామ సచివాయాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటించడమే కాకుండా సచివాలయాలకు వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా చూడాలన్నారు. ముఖ్యంగా స్పందనలో వచ్చే అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ కల్పన, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, గ్రామ సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఘనంగా పల్లకి సేవ



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో నవరాత్రి మహోత్సవాల్లో బాగంగా శుక్రవారం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రాఘవాచార్యులు , శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తర నామ పూజ, పల్లకి సేవ కార్యక్ర మాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో వైభవంగా అలంకరించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరుకు చెందిన వై. పిచ్చయ్య-లక్ష్మీకాంతమ్మ దంపతులు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్తలు దండి సురేష్, కుటుంబ సభ్యులు, భక్తులు ఉన్నారు.

## కలెక్టరేట్ వద్ద పంచాయితీ కార్మికుల ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, ఆగస్టు 26 ప్రభాతవార్త** గ్రామ పంచాయితీలలో పనిచేస్తున్న పంచాయితీ కార్మికులకు. స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం రూ. 20 వేలు అందజేయాలని...11 నెలల బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆయా చిరు ఉద్యోగులు ఏపీ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్-వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న ఏపీ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్-వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కేసీపెంచలనరసయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం నాగేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ పంచాయితీలలో మురికినంతా శుభ్రం చేస్తూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తూ...ప్రజల ఆరోగ్యాలను కాపాడుతున్న పంచాయితీ కార్మికులు-స్వచ్ఛభారత్ కార్మికులకు జిల్లాలో 11 నెలలుగా జీతాలు చెల్లించకపోవడం దారుణమన్నారు. కనీస వేతనాలు పెంచకపోవడం అటుంచి వున్న నామమాత్రపు వేతనాలు సక్రమంగా ఇవ్వకపోతుండడంతో ఆయా కార్మికులు కుటుంబాలతో సహా అవస్థలు పడుతున్నారన్నారు. పంచాయితీ కార్మికులు-స్వచ్ఛభారత్ కార్మికులకు నెలకు కేవలం రూ 3 వేల రూపాయల నుండి రూ. 6వేల రూపాయలు ఇస్తూ ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయించు కుంటోందన్న యూనియన్ నేతలు వీరికి కనీస వేతనాలు ఇవ్వాలని..పీఎఫ్-ఈఎస్ఐ అమలుచేయాల ని.. గుర్తింపుకార్డులు ఇవ్వాలని...ప్రతినెలా ఐదవ తేదీలోగా వేతనాలు చెల్లించాలని 1999లోనే ఉత్తర్వులు ఇచ్చినా అవి ఎక్కడా అమలవుతున్న దాఖలాలు లేవన్నారు. రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం తక్షణమే స్పందించాలన్న పెంచలనరసయ్య-నాగేశ్వరరావులు పంచాయితీ కార్మికులు-స్వచ్ఛభారత్ కార్మికులకు కనీస వేతనం రూ. 20 వేలు అందజేయాలని..మునిసిపల్ కార్మికులకు ఇస్తున్న విధంగానే వీరికికూడా హెల్త్ అలవెన్స్ అందజేయాలన్నారు. అలాగే 11 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఈ మేరకు నినాదాలు చేసిన గ్రామ పంచాయితీ కార్మికులు-స్వచ్ఛభారత్ కార్మికులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్‌లో జిల్లా రెవెన్యూ అధికారి సీ.వెంకటనారాయణమ్మకు అందజేశారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందాలి



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేలా గ్రామ సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామ సచివాలయాన్ని శుక్రవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సచివాలయంలో పనిచేసే ప్రతి ఉద్యోగి తమకు కేలాయించిన విధులు, బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలకు అనుగుణంగా సచివాలయ ఉద్యోగులు విధులకు హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఏ ఉద్దేశంతో సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసిందో అది పూర్తిస్థాయిలో నెరవేరేలా సచివాలయ ఉద్యోగులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

## ఘనంగా మదర్‌థెరిస్సా జయంతి వేడుకలు



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలోని నిరుపమా సీనియర్ సిటిజన్స్ హోం నందు శుక్రవారం ఘనంగా మద్‌థెరిస్సా జయంతి వేడుకలను క్రీమ్ సంస్థ నిర్వాహకులు తడిసిన ఇజ్రాయిల్ నిర్వహించారు.ఈకార్యక్రమంలో భాగంగ ఆయన వృద్దులకు పండ్లు,తినుబం డారాలు,బిసెట్లు అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు మదర్‌థెరిస్సాలాంటి సేవా మూర్తి ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.ఈకార్యక్రమంలో ప్రాజక్టు డైరక్టర్ అనురాధా, మేనేజర్ శేషాద్రి, ఆశ్రమ వృద్దులు పాల్గోన్నారు.

## ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిన మథర్‌థెరిస్సా



**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** మనం మాట్లాడే ప్రతి పలుకూ ప్రేమతో ఉండాలని మథర్‌థెరిస్సా చెప్పేవారని ఆమె వ్యక్తిగత జీవితాన్ని సైతం త్యాగం చేసి ఎందరో అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపారని తెలుగుదేశం పార్టీ నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోటంరెడ్డి.శ్రీనివాసులురెడ్డి కొనియాడారు. యువర్స్ సేవా సమితి 13వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వాహకులు లాజర్ మథర్‌థెరిస్సా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోటంరెడ్డి కేకును కట్ చేసి నిర్వాహకులను అభినందించారు. అనంతనం ఆయన మాట్లాడుతూ తన వ్యక్తిగత జీవితాన్నే త్యాగం చేసిన కష్టాల్లో ఉన్న వారిని వెతికి మరీ సహాయం అందిన ధన్యురాలు థెరిస్సా న్నారు. ఆమె ఆశయాలను సాధించేందుకు లాజర్ వంటి వ్యక్తులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చెయ్యడం గొప్ప విషయమన్నారు. నిరుపేదలకు అన్నదానం వితరణ, దుస్తులు పంపిణీ చేశారని ఆయన వెల్లడించారు. లాజర్ చేస్తున్న మంచి కార్యక్రమాలకు అందరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు కప్పిర.శ్రీనివాసులు, రేవతి, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన వారిని అరెస్ట్ చేయాలి

**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి ముసునూరు దళిత వా డకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ మృతికి కారకులైన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వికలాంగుల హక్కుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి, టిడిపి విభిన్న ప్రతిభావంతుల రాష్ట్ర ఉపాధ్యక్షులు మండవ వెం కట్రావు డిమాండ్ చేశారు. కరుణాకర్ మృతికి కారకులైన వారిని ఉపే క్షించకుండా అరెస్ట్ చేయాలని కోరారు. పెన్షన్ వెరిఫికేషన్ పేరుతో వికలాంగుల పెన్షన్ తొలగించే ప్రక్రియను వెంటనే నిలుపుదల చేయాల న్నారు. తొలగించిన వికలాంగ, వృద్దుల పెన్షన్‌ను పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.

వేధింపులకు తాళలేక ఆత్మహత్య చేసుకున్న వికలాంగుడు తిరుపతికి 25 లక్షల రూపా యలు ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని వారి తల్లిదండ్రులకు ఇంటిని నిర్మించి ఇవ్వా లన్నారు. విజయవాడ వైద్య శాలలో అత్యాచారానికి గురైన వికలాంగురాలుకు 25 లక్షలు ఎక్స్‌గ్రేషియో, ఇల్లు కట్టించి ఇవ్వాలన్నారు. ఈ డిమాండ్లు అన్ని సెప్టెంబరు 2వ తేది లోపల అమలు చేయకపోతే నిరాహార దీక్ష చేపట్టడం జరుగుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఊటుకూరులో టిడిపి సభ్యత్వ నమోదు



**వింజమూరు,ఆగస్ట్26,ప్రభాతవార్త:** వింజమూరు మండలం ఊటుకూరు పంచాయతీ పరిధిలో శుక్రవారం తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల టిడిపి అధ్యక్షుడు గూడా నరసారెడ్డి , తెలుగుయువత అధ్యక్షుడు మాదినేని రవీంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం వింజమూరు మండలంలో పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారన్నారు. టిడిపి సభ్యత్వం తీసుకున్నందువలన కార్యకర్తలకు జరిగే ప్రయోజనాలను వివరించారు. రానున్న ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజార్టీతో గెలిపించాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి ఆరికొండ శ్రీనివాసులు, జిల్లా తెలుగుయువత కార్యదర్శి అంకిపెద్దయ్య, గ్రామకమిటీ అధ్యక్షులు అంచూరు శ్రీనివాసులు, నాయకులు దుద్దుగుంట శ్రీనివాసులు, ఏడు కొండలు తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి నియోజవర్గ స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

తెలుగుదేశంపార్టీ విస్తృతస్థాయి నియోజకవర్గ, క్లస్టర్ సమావేశాలను జయప్రదం చేయాలని టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు , వింజమూరు మండల టిడిపి అధ్యక్షుడు గూడా నరసారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డిలు తెలిపారు. కలిగిరిలో జరిగే సమావేశానికి టిడిపి మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి , జాతీయ కార్యదర్శి బీదా రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు, రాష్ట్ర కార్యదర్శి చెంచలబాబు యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, పార్టీ పరిశీలకులు మురళీధర్‌లు హాజరవుతారని కావున నియోజకవర్గంలోని అన్ని మండలాల టిడిపి నాయకులు, కార్యకర్తలు , అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## రుద్రకోట సచివాలయాన్ని తనిఖీ చేసిన కావలి ఆర్డీవో



**కావలి రూరల్, ఆగస్టు 26 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోట సచివాలయాన్ని శుక్రవారం కావలి ఆర్డీవో శీనానాయక్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. రెవెన్యూ పరమైన సమస్యలు త్వరగా పరిష్కరించాలని, క్లిష్టమైనవి తన దృష్టికి తీసుకురావాలని సిబ్బందిని ఆర్డీవో ఆదేశించారు. రెవెన్యూ పరంగా పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. సిసిఆర్‌సి కార్డ్స్, ఓటర్‌కార్డు, ఆధార్‌కార్డును అనుసంధానాన్ని వేగవంతం చేయాలని బిఎల్‌వోలను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ ప్రజలకు మెరుగైన సేవలందించి ప్రజల మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి తహశీల్దార్ కొలగట్ల మాధవరెడ్డి, రుద్రకోట సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైభవంగా సామూహిక కుంకుమార్చన



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులోని పాటూరులో వెలసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి దేవి దేవస్థానంలో ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మనోహర్ స్వామి ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనం తరం మహిళా భక్తులచే సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలూ రు శ్రీనివాసులురెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పాల్గొన్నారు.

## లక్ష చిట్టి గాజులతో నాగవరపమ్మ అలంకరణ



**కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న గ్రామ దేవత నాగవరపమ్మ దేవస్థానంలో శ్రావణ మాసంలో వచ్చే ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో అభిషేక పూజలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా అమ్మవారికి 1.28 లక్షల చిట్టి గాజులతో ప్రత్యేకంగా అలంకరించారు. ఈ కా ర్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా శ్రావణ శుక్రవారం పూజలు



కోవూరు, ఆగస్టు 26 ప్రభాతవార్త : కోవూరులోని గాంధీపార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ఆఖరి శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేక పూజలను ఘనంగా చేపట్టారు. ఈ పూజా కార్యక్రమంలో చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళా భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

## సర్వజన ఆసుపత్రిలో నాణ్యమైన వైద్య సేవలు

**నెల్లూరు ఆగస్టు 26, ప్రభాతవార్త-వైద్యం** దర్గామిట్టలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేక వైద్యులు, ఎంతో అనుభవం, నైపుణ్యం ఉన్న వైద్యులతో ఒక్కరూపాయి ఖర్చు లేకుండా ప్రభుత్వం ద్వారా రోగులకు నాణ్యమైన వై ద్యాన్ని అందిస్తున్నామని పెద్దాసుపత్రి, మెడికల్ కళాశాల అభివృద్ధి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూ రు.లక్ష్మీసునంద, ఆసుపత్రి సూపరింటెండెంట్ వైద్యుడు సిద్దానాయక్‌లు వెల్లడించారు. ఈ మే రకు వారు శుక్రవారం ఆసుపత్రిలో జరిగిన విలేఖరుల సమావేశంలో వివరించారు. చిన్నపిల్లలకు, ప్రసూతి విభాగంలో ఎంతో నైపుణ్యం కలిగిన డాక్టర్లు సేవలందిస్తున్నారన్నారు. అలాగే రోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. పెద్దాసుపత్రిలో బ్లడ్‌బ్యాంక్‌లో గత కొంతకాలంగా రక్తం నిల్వ చేసే ఫ్రీజర్లు మరమ్మ త్తులకు గురి అయ్యాయన్నారు. ఇప్పటికే రెండుమార్లు ఈ విషయాన్ని కలెక్టర్ చక్రధర్‌బాబు దృష్టికి తీసుకె ళ్ళగా ఒక ఫ్రీజర్, ఒక రిఫ్రిజిరేటర్‌ను పెద్దాసుపత్రి బ్లడ్‌బ్యాంక్‌లో అమర్చామన్నారు. అలాగే ఫ్రీజర్ బాంబే నుంచి ఈ వారంలోనే రానుందన్నారు. అప్పటి వరకు పెద్దాసుపత్రికి సంబంధించిన రక్త నిల్వలను రెడ్‌క్రాస్ బ్లడ్‌బ్యాంక్‌లోనే ఉంచేలా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. పెద్దాసుపత్రికి వచ్చే రోగులకు రక్తం అవస రమైతే ఉచితంగా తాము అక్కడ నిల్వ ఉంచిన యూనిట్ల నుంచి రక్తం పొందేలా తాత్కాలిక సర్దుబాటు చర్యలు చేపట్టామన్నారు. అంతే కాకుండా పెద్దాసుపత్రికి చెందిన వైద్యులు, నర్సులు రెడ్‌క్రాస్ కార్యా లయంలో ఉండి పెద్దాసుపత్రి రోగులకు ఇబ్బంది లేకుండా రక్తం ఇచ్చే ఏర్పాట్లు చేశామన్నారు. మరో వారం లో పెద్దాసుపత్రిలో బ్లడ్‌బ్యాంక్ సేవలను పూర్తిస్థాయిలో పునరుద్ధరించడం జరుగుతుందన్నారు. తిరుపతి, కర్నూలులలో కూడా లేని విధంగా నెల్లూరు పెద్దాసుపత్రిలో ట్రాన్సిమిషన్ మెడిసిన్‌లో హైలీ క్వాలిఫైడ్ వైద్యులు, అలాగే ఎమెర్జెన్సీలోనే మెడి సిన్ చేసిన డాక్టర్లు ఉండడం వల్ల రోగులకు 24 గంటలపాటు మంచి వైద్య సేవలందుతాయన్నారు. త్వర లోనే పీజీ సీట్లు రానున్నాయన్నారు. మంచి వైద్య సేవలందించడం ద్వారా ఓపి సంఖ్యను విస్తృతంగా పెం చుతున్నట్లు తెలిపారు. రోగుల సంఖ్య కూడా రోజురోజుకి పెరుగు తోందన్నారు. పెద్దాసుపత్రిలో ఖాళీగా ఉన్న రేడియాలజిస్ట్ పోస్టును మంత్రి కాకాణి.గోవర్ధన్‌రెడ్డి సహకా రంతో భర్తీ చేసేందుకు చర్యలు తీసు కున్నామన్నారు. ఆసుపత్రిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటిని పర్యవేక్షించేందుకు సిబ్బందిని నియ మిస్తున్నామని వివరించారు. డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించే లా బయోమెట్రిక్ కఠినంగా అమలు చేస్తున్నామన్నారు. సేవాభావంతో పనిచేసే, నైపుణ్యం ఉన్న వైద్యులు బదిలీపై వచ్చారన్నారు. అన్నిరకాల పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకున్నామని పేర్కొ న్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్ర,ఆసుపత్రి కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## క్వాలిటిలేని టైల్స్ పరుస్తున్నారు విచారించండి



**జలదంకి, ఆగస్టు26, ప్రభాతవార్త:** జలదంకి మండలం గట్టుపల్లి సచివాలయ భవనానికి నాసిరక టైల్స్ పరుస్తున్నారు విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఆపంచాయతీ వై.సి.పి నేత గొట్టిపాటి.వెంకటప్రసాద్ శుక్రవారం ఎం.పి.డి.ఒ ఆదినారాయణకు ఫిర్యాదు చేశాడు.ఈమేరకు వినతి పత్రం అంద జేశాడు.క్వాలిటి లేని టైల్స్‌వేస్తే తొంద రగా పాడైపోయే అవకాశం వుందని ఎస్టిమేట్‌లో కనపరచిన టైల్స్‌వేస్తే నాణ్యతగా వుంటాయని ఆయన అన్నా రు.దీనిని పరిశీలించి చర్యలు తీసు కోవాలని ఆయన ఫిర్యాదులో కోరారు.

## సంగమేశ్వరుని సన్నిధిలో వైభవంగా లక్షకుంకుమార్చన





**సంగం ఆగస్టు 26 ప్రభాతవార్త** శ్రావణ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని మండలకేంద్రమైన సంగంలోని శ్రీ కామాక్షితాయి సమేత సంగమేశ్వరస్వామి వారి సన్నిధిలో వైభవంగా లక్షకుంకుమార్చనకార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు సామూహికంగా అమ్మవారికి లక్షకుంకుమార్చన పూజను నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పెన్నానదిలో నిమజ్జనం చేశారు.

## కన్నుల పండువగా శ్రీలక్ష్మీనరశింహస్వామి కళ్యాణం



**నెల్లూరు ఆగస్టు 26 ప్రభాతవార్త-హరనాధపురం** భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీ నరశింహస్వామి కళ్యాణ మహోత్సవ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. అశేష భక్తుల గోవింద నామ స్మరణలు, వేద మ ంత్రాలు, మంగళవాయిద్యాల నడుమ శ్రీదేవి భూదేవి సమేతంగా నరశింహస్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. స్థానిక బాలాజీనగర్, పద్మావతినగర్‌లో వెలసియున్న శ్రీసాయిబాబా (అద్దాలసాయిబాబా) మందిరంలో శ్రీసాయిమాతా నిత్య అన్నప్రసాదాలయం మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం శ్రీలక్ష్మీ నరశింహస్వామి కళ్యాణ మహోత్సవవేడుకలను నిర్వహించారు. వేలాదిగా భక్తులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని తరించారు. విశేష పుష్పాలతో దేవ,దేవేరులను సుందరంగా అలంకరించిన అర్చకులు శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. ఉబయకర్తలు చీకిరెడ్డి విజయసేనా రెడ్డి, వాణి, నన్నా కిరణ్‌కుమార్,సుధ దంపతులు స్వామి అమ్మవార్లకు ఇతోధికంగా పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యవచనం, గౌరి పూజ, మాంగల్యధారణ, తలంబ్రాలు తదితర కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ముత్యాల తలంబ్రాలు, కల్యాణ అక్షింతల వితరణ చేశారు. మందిర నిర్వాహకులు మధుసాయి, గౌరవ సలహాదారులు పోబోలు రామసుబ్బయ్య తదితరులు భక్తుల సౌకర్యాలను పర్యవేక్షించారు. అన్నదాన ఉబయ కర్తలుగా మెంటా శరత్‌కుమార్, రేవతి, వేముల వెంకటాద్రి-పద్మజ, పొట్లూరి షణ్ముఖాచారి-సాయికీర్తి, యేల్చూరు రామకృష్ణ-రేవతి, గాలి కామాక్షయ్య-కవిత దంపతులు వ్యవహరించారు. నేడు కోటిసాయి నామ అన్నదాన మహా యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

### 28న జరిగే "మోగా రక్తదాన శిబిరాన్ని" విజయవంతం చేయండి



**నెల్లూరు,ఆగస్టు26 ప్రభాతవార్త-విద్య** పేద ప్రజలకు సేవ చేయ్యాలనే ఉద్దేశ్యంతో తమ మాతృమూర్తి పేరుమీద "అప్పాల సుశీలమ్మ ఫౌండేషన్‌ను" స్థాపించటం జరిగిందని చిరంజీవి యువత జిల్లా గౌరవాధ్యక్షులు, సరయుహీరో అధినేత అప్పాల రాజ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని హీరో షోరూంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 20 సంవత్సరాలుగా హీరో షోరూంలతో పాటూ వ్యాపార రంగాల ద్వారా జిల్లా వాసులకు సుపరిచితులమైన తాము అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. ఇందులో భాగంగా పేదలకు అన్నదాన, రక్తదాన, పేదలకు చదువులకు నగదుసాయం, బాధితులకు ఆపన్నహస్తం వంటి కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ మాతృమూర్తి జ్ఞాపకార్థం పేదలకు సేవ చేయ్యాలనే తలంపుతో ఈనెల 28న మాతృమూర్తి పేరుతో అప్పాల సుశీలమ్మ ఫౌండేషన్ ను ప్రారంభిస్తామన్నారు. ఈ ఫౌండేషన్ ను తమ వ్యాపార సంస్థలనుండి వచ్చిన ఆదాయంతో నిర్వహిస్తామని బయటనుండి ఎటువంటి డోనేషన్లను స్వీకరించబోమని స్పష్టంచేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నోవా బ్లడ్‌బ్యాంక్ వారి సౌజన్యంతో నగరంలోని స్థానిక మినిబైపాస్‌లోని పరమేశ్వరి, మహేశ్వరి కళ్యాణమండపంలో 28తేదీన ఉదయం7 గంటలనుండి సాయంత్రం 6 గంటల వరకు మోగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించతలపెట్టనున్నామన్నారు. రక్తదానం చేయటమంటే ఆదపలో ఉన్న ముగ్గురికి ప్రాణదానం చేయటమేనని అందరూ విధిగా రక్తదానం చేయ్యాలన్నారు. జిల్లాలో విషజ్వరాలు, డెంగ్యూ, మలేరియా జ్వరాలు తీవ్రంగా ఉన్నాయని, రక్తకొరత ఏర్పడుతుందన్నారు. దీనిని నివారించేందుకు తాము ఈ మోగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేస్తున్నారు. 20 సంవత్సరాలుగా జిల్లా వాసులకు సేవ చేసిన తాము ఎఎస్ ఫౌండేషన్ ద్వారా నిర్వహించే తోలి కార్యక్రమంలో తమ వ్యాపార సంస్థల సిబ్బంది, మోగా అభిమానులు, పుర ప్రజలు అందరూ విరివిగా పాల్గొని విజయవంతం చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరయుహీరో నిర్వాహకులు అప్పాల దీలీప్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం మథర్ థెరిస్సా



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** భారతరత్న మథర్ థెరిస్సా సేవకు ప్రతిరూపమని డాక్టర్ రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డిలు తెలిపారు. కావలి పట్టణం కామాటి వారి వీధిలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆవరణలో శుక్రవారం డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో మథర్ థెరిస్సా జయంతి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వ్యాధిగ్రస్తులకు, అనాధలకు, కుష్ఠువ్యాధిగ్రస్తులకు ఎనలేని సేవ చేసిన మథర్ థెరిస్సా చరిత్రలో నిలిచిపోయారన్నారు. ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మథర్ థెరిస్సా బాటలో అందరూ పయనిం చాలన్నారు. సామాజిక సేవ చేయాలన్నారు. అనంతరం గర్భవతులకు ఐరన్ టానిక్‌లు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవా సంస్థల గౌరవ సలహాదారుడు యం.మాలకొండారెడ్డి, మహిళా పోలీస్ సౌమ్య, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రతిభాపురస్కారం అందుకున్న బుచ్చి ఎస్ఐ



**బుచ్చి ఆగస్టు 26 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎస్ఐ వీరప్రతాప్ పనితీరుకు గుర్తింపుగా వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రతిభా పురస్కారాన్ని అంద జేశారు.ఈ సందర్బంగా ఆయనను పలువురు ప్రశంసించారు.






## లక్ష్యంతో చదవండి-ఉన్నతశిఖరాలు అదిరోహించండి



**బుచ్చి ఆగష్టు 26 ప్రభాతవార్త** ప్రతి ఒక్కరు లక్ష్యంతో చదవాలని ఉన్నతశిఖరాలు అధిరోహించాలని ఎబిసిడబ్ల్యూ శ్రీదేవి సూచించారు.బుచ్చిరెడ్డిపాళెం బిసి కాలేజి హాస్టల్‌ను పరిశీలించిన సందర్బంగా ఆమె మాట్లాడుతు తల్లిదండ్రులు పిల్లలపైన ఎన్నో ఆశలు పెట్టుకొని హాస్టల్స్‌కి పంపుతారని వారి ఆశలకు తగినట్టుగా వ్యవహారించాలని ఆమె సూచించారు.ప్రస్తుతం అన్ని పరీక్షలలో ఆడపిల్లలు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని ఆమె చెప్పారు. ఈ సందర్బంగా ఆమె విద్యార్డులను కొన్ని ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెను చార్టీ పరిశీలించారు. విద్యార్డులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెను తప్పకుండా అమలు చేయాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఆమె వెంట సంక్షేమాధికారిణి కామేశ్వరమ్మ,సంక్షేమాధికారిణి లక్ష్మీ సిబ్బంది ఉన్నారు.

## ఏరియా వైద్యశాల ఆవరణలో మథర్ థెరిస్సా జయంతి వేడుకలు



**కావలి, ఆగస్టు 26 ప్రభాతవార్త** నోబుల్ శాంతి పురస్కార గ్రహిత, భారతరత్న మథర్ థెరిస్సా జయంతి వేడకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా వుందని సెంట్రల్ బ్యాంక్ మాజీ డైరెక్టర్, రెడ్‌క్రాస్ జిల్లా వైస్ చైర్మన్, డిబిఎస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్‌నాయుడు తెలిపారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో దామిశెట్టి ఫౌండేషన్ ఏర్పాటు చేసిన మథర్ థెరిస్సా విగ్రహానికి శుక్రవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుధీర్‌నాయుడు మాట్లాడారు.సేవకు మారుపేరుగా మథర్ థెరిస్సా నిలిచిపోయారన్నారు. సేవకు కులంతో, ప్రాంతంతో, మతంతో సంబంధం లేదని చాటిచెప్పిన మహోన్నతమైన వ్యక్తి మథర్ థెరిస్సా అని కొనియాడారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా వైద్యశాల ఆర్‌యం ప్రసాద్, ఎన్జీవో కావలి తాలూకా అధ్యక్షులు ఎన్.శివకుమార్, శ్రీనివాస్, వెంకయ్య, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మేలు జాతి దూడల ప్రదర్శన



**ఉలవపాడు రూరల్, ఆగష్టు 26, ప్రభాతవార్త** మన్నేఇకోట గ్రామంలో కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన మేలు జాతి దూడల ప్రదర్శన కార్యక్రమం, అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘ కార్యదర్శి డాక్టర్ షేక్ కాలేషా పాల్గొన్నారు. పశువులలో మేలుజాతి దూడలు పొందాలంటే ఎటువంటి మెలుకువలు పాటించాలి, దూడల పెంపకం మీద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పారు. కందుకూరు డివిజన్ ఉపసంచాలకులు డాక్టర్ చంద్రశేకర్ దాణామృత ప్రాముఖ్యత గురించి చెప్పి రైతులు, రైతు భరోసా కేంద్రాలలో ఉన్న సిబ్బందికి చెప్పి వాటిని సబ్సిడ మీద పొందవచ్చని చెప్పారు.

## త్వరలో మత్యకారేతర ప్యాకేజి పంపిణి



**ముత్తుకూరు, ఆగస్టు26, ప్రభాతవార్త:** ముత్తుకూరు మండలంలోని తెల్లరేషన్ కార్డు కలిగివున్న ప్రతి కుటుంబానికి త్వరలోనే మత్యకారేతర ప్యాకేజిని పంపిణీచేయడం జరుగుతుందని వ్యవసాయశాఖామంత్రి కాకాని గోవర్ధనరెడ్డి అన్నారు శుక్రవారం మండలంలోని పాటువారికండ్రిక, దువ్వూరివారిపాళెం గ్రామాలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారుఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అక్టోబర్ మాసంలో ఏపి జెన్‌కో పవర్‌ప్లాంటు మూడోయూనిట్‌కు శంకుస్థాపనకు రావడం జరుగుతుందని అపుడేఅర్హులకు 25వేల చొప్పున పంపిణీ చేయడం జరుగుతుందని అలాగే మత్యకారులకు మినీ ఫిస్సింగ్ హార్బర్ బూసేకరణ జరుగుతుందన్నారు.తెలుగుదేశం నాయకులు అభివృద్ధి చూచి ఓర్వలేక బాదుడే బాదుడంటూ వాళ్ళకు వాళ్ళే బాదుకుంటున్నారు తప్పా మన ప్రభుత్వానికి డోకాలేదన్నారు ఆరోజు ఎన్నికల మేనెపెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామన్నారు.ఎక్కడకు వెళ్ళినాసరే ప్రజలు బ్రహ్మరదం పడుతున్నారన్నారు.మండల కన్వీనర్ మెట్టా.విష్ణువర్ధనరెడ్డి,నె ల్లూరు.శివప్రసాద్,స్తానిక సాయకుడు మాచిరెడ్డి.శేఖర్‌రెడ్డి,దువ్వూరు.చంద్రశేఖరరెడ్డి అదికారులు పాల్గొన్నారు.